# ఓటమి భయంతోనే సీతక్క ఆరోపణలు

**ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరెం సంతోష్, తాడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ**




మంగపేట/ తాడ్వాయి, నవంబర్ 25 : ఓటమి భయంతోనే ఎమ్మెల్యే సీతక్క ఎన్నికల ప్రచారంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నదని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరెం సంతోష్, తాడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. గురువారం వారు ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లలో ఏ గ్రామాన్ని అభివృద్ధి చేయని సీతక్కకు ఎన్నికలు రాగానే ఆదివాసీ పల్లెలు గుర్తుకొస్తాయన్నారు. మండలంలోని అబ్బాయిగూడెం ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే ఓటమి భయంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేసినట్లు ఆరోపించారు. గతంలో దివంగత మాజీ మంత్రి చందూలాల్ హయాంలో గ్రామంలో 31 డబుల్ బెడ్రూం ఇండ్లు, రూ.70 లక్షలతో రోడ్డు నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఎలాంటి అభివృద్ధి చేయని సీతక్కకు ఈసారి ఓటు అడిగే హక్కు లేదన్నారు. తాడ్వాయి ఎంపీపీ మాట్లాడుతూ వివిధ మండలాల్లో ఎంపీపీ భూములు లాక్కున్నదని సీతక్క ఆరోపించారని, తాను రాజకీయాల్లోకి రాకముందే ఈ కేసు హైకోర్టులో ఉందన్నారు. తాను ఎంపీపీ అయిన తర్వాత తీర్పు వచ్చిందని, అయినా వారికి అన్యాయం జరుగకుండా వివిధ సంఘాలతో చర్చించి సమస్యను పరిష్కరించుకున్నామని తెలిపారు. నాకు రైతులకు మధ్య జరుగుతున్న భూ వివాదంలో సీతక్క ముఖ్య అనుచరుడు ఆ భూమి తనదని, కోర్టు ద్వారా నోటీసులు పంపించాడని తెలిపారు. తమ ఊరు కాని వ్యక్తికి మేడారంలో భూమి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. మలుగులో వ్యతిరేకత రావడంతో ఏం చేయాలో తెలియక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ సర్కారే మళ్లీ వస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, **NAVAL KISHORE BHATTAD** (Old Name ) **S/o. MURALIDHAR BHATTAD,** R/o. Villa No. 62, Ramky Enclave, Station Road, Warangal 506002, T.S., have changed my name as **NAVAL KISHOR BHATTAD** (New Name) **S/o. MURALIDHAR BHATTAD**
NTW-000

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**CHANGE OF NAME**

★**I, SYED MUMTAZ BEGUM, R/o. H.No.** 1-9-636, Police Colony, Basith Nagar, Subedari, Hanamkonda-Warangal, TS. Changed My Name as MUMTAZ BEGUM, W/o. Syed Nawab.
NT-313156

**CHANGE OF NAME**

★**I, BOBBILI NARSAIAH, S/o. Lingaiah,** R/o. 3-8/A, BC Colony, Jayapuram, Dist. Mahabubad, TS. I have Changed My Name as BOBBALA NARSAIAH, S/o. Bobbala Lingaiah.
NT-313156

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# అభివృద్ధికి కేరాఫ్ భూపాలపల్లి


భూపాలపల్లి సమీకృత కలెక్టరేట్

- **నియోజకవర్గానికి నిధుల వరద**
- **మారిన నల్లనేల రూపురేఖలు**
- **కలెక్టరేట్, మెడికల్ కళాశాల, జిల్లా పోలీస్ కార్యాలయాలతో కొత్త శోభ**
- **కుగ్రామం నుంచి జిల్లా కేంద్రం స్థాయికి..**

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 22(నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచింది. సీఎం కేసీఆర్ ప్రత్యేక ఫోకస్ చేసి నిధుల వరద పారించారు. దీంతో నల్ల నేల రూపురేఖలు మారిపోయాయి. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి పట్టణం, జిల్లా కేంద్రం స్థాయికి ఎదిగింది. సమీకృత కలెక్టర్, మెడికల్ కళాశాల, జిల్లా పోలీస్ కార్యాలయంతో జయశంకర్ జిల్లా కొత్త శోభ సంతరించుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్పీకర్‌గా సిరికొండ మధుసూదనాచారి, అనంతరం ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లిలో అభివృద్ధిని పరుగులు పెట్టించారు.

### కుగ్రామం నుంచి జిల్లా స్థాయికి..

ప్రస్తుత కమలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి మన్సిపాలిటీగా, జిల్లా కేంద్రంగా ఎదిగింది. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గడిచిన ఐదేళ్లలో రూ.120 కోట్లతో పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించి రూపురేఖలు మార్చారు. భూపాలపల్లి నుంచి కాశీంపల్లికి డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, భూపాలపల్లిలో డబుల్‌రోడ్డు, సెంట్రల్ లైటింగ్, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, సింగరేణి కార్మికులకు 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్లు, టేకుమట్ల, రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య మానేరుపై బ్రిడ్జి నిర్మాణం, అన్ని మండలాల్లో డబుల్ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, భూపాలపల్లిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రేగొండలో డీబీఎం-38 కాలువ ద్వారా నీటి సరఫరా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కళ్ల ముందు సాక్ష్యాత్కరిస్తున్నాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువులను పూడికతీత పనులు చేపట్టడంతో జలకళతో ఉట్టి పడుతున్నాయి. బైపాస్ రోడ్డుకు రూ.135 కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభమయ్యాయి.

### మెడికల్ హబ్‌గా

ఎమ్మెల్యే గండ్ర కృషితో సీఎం కేసీఆర్ భూపాలపల్లికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు .ప్రస్తుతం తరగతులు కొనసాగుతున్నాయి. దానికి అనుబంధంగా 300 పడకల ఆస్పత్రికి రూ.100కోట్లు మంజూరు కాగా పనులు కొనసాగుతున్నాయి. అలాగే రూ.25లక్షలతో 50 పడకల ఆయుష్ దవాఖాన నిర్మాణంలో ఉంది. ఇదిలా ఉండగా ఇప్పటికే సిరికొండ మధుసూదనాచారి హయాంలో నిర్మించిన 100 పడకల ఆస్పత్రికి ఎమ్మెల్యే గండ్ర, సీఎం కేసీఆర్ కృషితో అన్ని వసతులు కల్పించి వైద్య పరికరాలు మసకూర్చి ఉపయోగంలోకి తెచ్చారు. దీంతో పాటు రూ.1.25 కోట్లతో తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలను అందుబాటులోకి తెచ్చారు.

### కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం

ప్రజలకు సౌకర్యార్థం సీఎం కేసీఆర్ భూపాలపల్లిలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మించి అన్ని కార్యాలయాలు ఒకే చోట చేర్చి పాలనను అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే రాజుల కోటను మరిపించేలా జిల్లా పోలీసు కార్యాలయాన్ని నిర్మించి పోలీస్ కార్యాలయాలను ఒకే చోటికి చేర్చారు.

### నియోకవర్గంలో అభివృద్ధి ఇలా..

- రూ.120 కోట్లతో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి
- మెడికల్ కళాశాల, 300 పడకల ఆస్పత్రికి : రూ.100 కోట్లు
- సమీకృత కలెక్టరేట్ : రూ.69.62కోట్లు
- జిల్లా పోలీస్ కార్యాలయం : రూ.25 కోట్లు
- జిల్లా ప్రధాన వైద్యశాల : రూ.30కోట్లు
- ఆయుష్ హాస్పిటల్ : రూ.25 కోట్లు (నిర్మాణంలో ఉంది)
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ : రూ.10కోట్లు (నిర్మాణంలో ఉంది)
- వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ : రూ.3కోట్లు
- మిషన్ భగీరథ : రూ.90కోట్లు
- భూపాలపల్లి నుంచి కాశీంపల్లి డబుల్ రోడ్- సెంట్రల్ లైటింగ్ : రూ.25కోట్లు
- సింగరేణి కార్మికులకు 994 డబుల్ బెడ్‌రూం క్వార్టర్లు (రామప్ప కాలనీ) : రూ.226కోట్లు
- బైపాస్ రోడ్డు : రూ.135 కోట్లు (సర్వే పనులు ప్రారంభం)
- భూపాలపల్లి మెయిన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ : రూ.70కోట్లు
- తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ : రూ.1.25 కోట్లు
- 817 మందికి 2,756 ఎకరాలకు పోడు పట్టాలు
- 20 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు(15 ఎకరాల స్థలం కేటాయింపు) : రూ.9.50 కోట్లు మంజూరు


మెడికల్ కళాశాల


జిల్లా పోలీస్ కార్యాలయం

# ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 23 : జిల్లాలోని మాంటిస్సోరి స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలను గురువారం కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న 141 మంది, ములుగు జిల్లా సిబ్బందితో పాటు పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఫెలిసిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.


ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

## నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా
# కైసిక ద్వాదశి వ్రతాలు

పోచమ్మమైదాన్, నవంబర్ 23: తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మప్రచార పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24న శుక్రవారం కైసిక ద్వాదశి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పది ప్రాంతాల్లో కైసిక ద్వాదశి వ్రతాలను మాల దాసురులు ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో కాజీపేట, గోపాల్‌పూర్, వరంగల్ జిల్లాలో బాలాజీ నగర్, వర్ధన్నపేట, ములుగు జిల్లాలో జవహర్‌నగర్, గోవిందరావు పేట మండలం చల్వాయి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మదీనా నగర్, భూపాలపల్లి, మద్దులపల్లి, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తొర్రూరు మండలం పోలెపల్లి, జనగామ జిల్లా రఘునాథపల్లిలో నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నీ కూడా మాల దాసురులు (మిత్తల్ అయ్యల్వార్లు) ఉన్న ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.